# సహకార విద్యుత్ సరఫరా సంఘం, లిమిటెడ్ ,సిరిసిల్ల
(రి.నెం.748/టి.డి)
సిరిసిల్ల-505 301(రాజన్న సిరిసిల్ల జిల్లా)

COMPLAINT NO.15

దరఖాస్తుదారుని పేరు మరియు వివరాలు: ఎస్ . రాజిరెడ్డి, రామన్న పేట , బోయినిపల్లి

సమస్య – సలహా

| క్ర.సం | విషయము | వివరణ |
|---|---|---|
| 1 | మా గ్రామము రామన్నపేట మండలం బోయినపల్లి కి చెందిన విద్యుత్తు గ్రామ ప్రజానిధిగా కావలసిన అవసరాలను మీకు తెలియజేయుచున్నాను. గ్రామంలో రైతుల కొందరు విద్యుత్ వ్యవసాయంనకు అవసరమైన మోటర్ల సాంక్షన్ కొరకు విధించిన ఖర్చు నిమిత్తం డిమాండ్ నోటీస్ ని బట్టి డబ్బులు పేమెంటు చేసినప్పటికీ వైర్ కండక్టర్ లేనందున అవసరమైన పోలాల్లో వేసి ఉన్న వైరు గుంజక ఆగిన మోటర్లు ఎన్నో ఉన్నాయి అందుకొరకు సాధ్యమైనంత తొందరగా వైర్లు మంజూరు చేయించి రైతులను ఆదుకోవాలని ప్రత్యేకంగా కోరుచున్నాను<br>సాధారణంగా గ్రామంలో లూజ్ లైన్స్ ను బిగించడానికి అవసరమైన చోట మిడిల్ పోల్స్ కూడా అవసరం ఉంటది కాబట్టి పోల్స్ కూడా ఎక్కువగా ఉన్నందున మీరు అవసరాలను చూడవలెను<br>అధికమించటానికి కూడా నిధులు అవసరం కాబట్టి సెస్ కు రావలసిన నిధులు బాకీ ఉన్న రైతుల వద్ద నుండి వాయిదాలలో చెల్లించడానికి రైతులకు తెలియజేయడానికి ప్రచారం గ్రామసభలో ఏర్పాటు చేసి ప్రచారం చేయవచ్చు ఆ బాధ్యత కొంచెము గ్రామ ప్రతినిధుల పై కూడా బాధ్యత ఏర్పాటు చేయవలయును. సిబ్బంది కూడా అందరూ సహకరించాలని నేను ప్రార్థిస్తున్నాను. రైతులను ఏ సమస్య విషయంలో గాని మేము సహకరిస్తామని సిబ్బంది ద్వారా గ్రామ సభలో చెప్పించే ప్రయత్నం చేయాలని విన్నవించుకుంటున్నాను.<br>సబ్ స్టేషన్ లకు ఇచ్చే విద్యుత్ శక్తి నాణ్యతగా ఉండాలి బోయిన పల్లి సబ్ స్టేషన్ ఇచ్చే కనెక్షన్ మల్లారం నుండి తీసుకున్నారు. అందువలన 30 కి.మి పైన నుండి తీసుకున్న విద్యుత్ శక్తి కూడా లో వోల్టేజ్ ఏర్పడి తరచుగా ట్రిప్పింగ్ ఏర్పడి ట్రాన్స్ఫార్మర్లు ఫీజులు కొట్టిపేయడం వలన మోటర్లు కూడా కాలిపోవడానికి కారణమవుతుందని ఇంతకు ముందే జనరల్ బాడీ మీటింగ్ లో కూడా | ఇట్టి విషయంలో పూర్తిగా సర్వే చేయించి, ఎక్కడైతే మిడిల్ పోల్స్ అవసరమో సెస్ ద్వారా మిడిల్ పోల్స్ వేయడం జరుగుతుంది. రైతులు తమ బాకీలు వాయిదా పద్ధతిలో చెల్లించుటకు అవకాశం కల్పిస్తూ రైతులకు తెలియజేయుటకు ప్రచారం గ్రామ సభల ద్వారా, మైకుల ద్వారా & సోషల్ మీడియాను వినియోగించి బకాయిలు వసూలు చేయుటకు తగిన చర్యలు చేపట్టబడును.<br><br>ఇట్టి విషయం ట్రాన్స్ కో & TGNPDCL కు సంబంధించినది. ఇట్టి విషయాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి తగిన కృషి చేస్తాము. బోయినిపల్లి మండలానికి సంబంధించిన 132/33 KV |

| | | |
|---|---|---|
| | ఎన్నో సార్లు తెలియజేయుచున్నగాని ఎవరు పట్టించుకోవడం లేదు అందువలన బోయిన్పల్లి లో సబ్ స్టేషన్ వద్ద 7-8 ఎకరాల భూమి ఉన్నది అందుకు తప్పనిసరిగా 132/33 కెవి సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేయుటకు తొందర పడవల్సిందిగా కోరుచున్నాము. అదియే కాకుండా సోలార్ సబ్ స్టేషన్ కూడా ఏర్పాటు చేయవలసిందిగా చెప్పిన అది ఇప్పటివరకు అవుతుందో ఎవరికి తెలియదు అందుకని సెస్ ఒక సహకార సంస్థ అయిన రైతు లోకానికి ఒక పెన్నిధి అయి యున్నది. అశ్రద్ధ చేసినచో రైతు లోకమంతట బాధలు చిక్కుకుంటారు. వ్యవసాయం చేయలేని పరిస్థితి రైతులకు రాగలదు అదిమే కాకుండా పూడూరు నుండి 33 కెవి దీని యొక్క దూరము లైన్ లెన్త్ 35 కి.మి కన్నా ఎక్కువగా ఉండుట వలన విద్యుత్ సరఫరా లో అంతరాన్ని పునరిద్ధరించడానికి ఎక్కువ సమయం పడటం వలన బోయినపల్లి మండలానికి 132/3 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయగలరు. ఇదేమీ కాకుండా మాన్వాడ సబ్ స్టేషన్ కూడా మంజూరి అయి ఉన్నది. కానీ దానికి స్థలం ఏర్పాటు చేయలేదు ప్రస్తుతం వెంకట్రావుపల్లి సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా చేయబడుతుంది. ఒకే లైను తీవ్ర దూరం ఉన్నందున రైతులకు తీవ్ర లోడు యుండునప్పుడు విద్యుత్ సరఫరా చేయడం కొరకు ఇబ్బంది కాగలదు అందుకొరకు బోయినపల్లిలో 132/33 కెవి సబ్ స్టేషన్ మంజూరు చేయగలరు. | సబ్ స్టేషన్ గురించి ట్రాన్స్ కో వారికి నివేదించడం జరిగినది. |

పరిపాలనా సంచాలకులు

సెస్ లి॥ సిరిసిల్ల